Namasthe Telangana 02 31/07/15

# ట్రాన్స్‌పోర్ట్ హబ్‌కు అడుగులు..

నమస్తే తెలంగాణ, సిటీబ్యూరో : పాతగాంధీ హాస్పిటల్ (సికింద్రాబాద్) స్థలంలో ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌ఫోర్ట్ హబ్‌ను నిర్మించనున్నారు. ఆర్టీసీ, ఎంఎంటీఎస్, రైల్వే, మెట్రోరైల్ సౌకర్యాలతో ప్రపంచస్థాయి ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్ హబ్‌గా ఏర్పాటుకాబోతోంది. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలోని పాత గాంధీ హాస్పిటల్‌కు చెందిన స్థలాన్ని మెట్రోరైల్ ప్రాజెక్ట్‌కు కేటాయించిన విషయం తెలిసిందే. విశ్వనగరానికి తగినట్లుగా ఇక్కడ భారీ హంగులతో ట్రాన్స్‌పోర్ట్ హబ్‌ను నిర్మించడానికి హెచ్ఎంఆర్ వర్గాలు కసరత్తు చేస్తున్నాయి. ఆర్టీసీ, ఎంఎంటీఎస్, రైల్వే, మెట్రోరైల్‌సహ ఇక్కడ అన్నీ రవాణా వ్యవస్థలు ఒకదానితో మరొకటి అనుసంధానం చేయబడి ఉంటాయి. నగరం మధ్యలో ఏర్పాటు చేసే ఈ హబ్‌తో రవాణా కష్టాలు తీరనున్నాయి. ఇది నగరంలో నిర్మించబోయే మరిన్నీ టాన్స్‌పోర్ట్ హబ్‌లకు మోడల్‌కానుంది.

**భారీ స్కైవాక్‌లు..**

ఇక్కడ నిర్మించే రెండు మెట్రోస్టేషన్లతో.. రైల్వేస్టేషన్‌ను కలుపుతూ రెండు భారీ స్కైవాక్‌లు నిర్మించనున్నారు. ఒకటి కిలోమీటర్ మేర.. మరొకటి 200 మీటర్ల మేర ఉండనుంది.

మొదటగా సికింద్రాబాద్ వెస్ట్ మెట్రో స్టేషన్ వద్ద గల టాన్స్‌పోర్ట్ హబ్ నుంచి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లోని రైల్వే ప్లాట్‌ఫాంలను కలుపుతూ 200 మీటర్ల మేర స్కైవాక్‌ను నిర్మించనున్నారు. ట్రాన్స్‌పోర్ట్ హబ్ వద్దగల వెస్ట్ మెట్రో స్టేషన్ నుంచి, ఒలిఫెంటా బ్రిడ్జి, లేఖాభవన్ సమీపంలో నిర్మించే సికింద్రాబాద్ ఈస్ట్ మెట్రో స్టేషన్ వరకు సుమారుగా కిలోమీటర్ మేర స్కై వాక్‌ను నిర్మించనున్నారు. అక్కడి నుంచి తిరిగి రైల్వేస్టేషన్‌తో మరో స్కైవాక్ ద్వారా అనుసంధానం చేయనున్నారు. దీంతో రైల్వేస్టేషన్ పరిసరాల్లో తచ్చాడే పాదచారుల తిప్పలు తప్పనున్నాయి. ఈ రెండు స్కైవాక్‌ల ద్వారా ప్రయాణికులు నేరుగా ప్లాట్‌ఫాంలకు చేరుకోవడానికి ఆస్కారం ఉంటుంది. ఇక్కడే 1.64 ఎకరాల స్థలంలో సైనిక విశ్రాంతి గృహాన్ని( సైనిక్ ఆరాంఘర్) నిర్మించనున్నారు. మెట్రోరైల్ ప్రాజెక్ట్ కోసం వివిధ ప్రాంతాల్లో రక్షణ శాఖకు చెందిన స్థలాన్ని తీసుకున్నారు. ఇందుకు పరిహారంగా పాత గాంధీ హాస్పిటల్ స్థలంలోనే విశ్రాంతి గదిని, సైనిక సామగ్రిని భద్రపరుచుకునేందుకు గోదాంను నిర్మించనున్నారు.



హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డితో కలిసి మెట్రో పనులను పరిశీలిస్తున్న మంత్రి తలసాని

**మెట్రో పనులను పరిశీలించిన మంత్రి తలసాని..**

సికింద్రాబాద్ స్టేషన్ వద్ద మెట్రోరైల్ ప్రాజెక్ట్ పనులను వాణిజ్య పన్నుల శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ గురువారం పరిశీలించారు. ఆయన వెంట హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ఇతర ఇంజినీర్లు రాగా.. పలు సమస్యలను మంత్రి అక్కడికక్కడే పరిష్కరించారు. పాత గాంధీ హాస్పిటల్ స్థలంలో నిర్మిస్తున్న సికింద్రాబాద్ వెస్ట్ మెట్రో స్టేషన్‌ను మంత్రి, ఎండీ ఇరువురు పరిశీలించారు. అనంతరం హెచ్ఎంఆర్ ఎండీ ఇతర ఇంజినీర్లు బోయిగూడ-కాచిగూడ వరకు 8 కిలోమీటర్ల మేర తనిఖీలు చేశారు. ఈ ప్రాంతంలోని నీటిపైపులైన్లు, విద్యుత్‌లైన్లును తరలించాలని జీహెచ్ఎంసీ అధికారులుకు సూచించారు. ముషీరాబాద్ నుంచి కాచిగూడ వరకు మెట్రో నిర్మాణంతో చెడిపోయిన రోడ్ల స్థానిలో బీటీ, సిమెంట్ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరుచేస్తామని హెచ్ఎంఆర్ ఎండీ హామీనిచ్చారు. ఈ తనిఖీల్లో హెచ్ఎంఆర్ ఇంజినీర్లు విష్ణువర్థన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**పాత గాంధీ హాస్పిటల్ స్థలంలో నిర్మాణం**

**హబ్ నుంచి స్టేషన్‌ను కలుపుతూ రెండు స్కైవాక్‌లు**

**సురక్షితంగా నాగదేవత ఆలయం**

**1.65 ఎకరాల్లో సైనిక విశ్రాంతి గృహం**

**మెట్రో పనులను పరిశీలించిన మంత్రి తలసాని, హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి**

**నాగదేవత ఆలయం సేఫ్..**

గాంధీ హాస్పిటల్ స్థలంలోని నాగదేవత ఆలయ సమస్యను మంత్రి సమక్షంలో పరిష్కరించారు. సాంబమూర్తినగర్ బస్తీ వాసుల కొలుచుకునే నాగదేవత ఆలయం. నిమ్మచెట్టు ప్రాజెక్ట్‌లో భాగంగా కూల్చివేయాల్సి ఉంది. ఇక్కడి దేవతను స్థానికులు కొలుచుకుంటూ పూజలు చేస్తారు. అయితే మంత్రి సూచనతో స్థానికుల కోరిక మేరకు నాగదేవత ఆలయం కోసం 35 చదరపు గజాల స్థలాన్ని ఇవ్వడానికి హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి అంగీకరించారు. ఈ సమస్య గత కొంత కాలంగా పెండింగ్ ఉంది. ఆలయాన్ని కూల్చివేయరాదని స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే మంత్రి చొరవతో సమస్య పరిష్కారమయ్యింది. ఇంత సున్నితమైన సమస్యను అత్యంత చాకచక్యంతో పరిష్కరించడం పట్ల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

Mana Telangana — 31/07/15

# సికింద్రాబాద్ ఇక సమగ్ర రవాణ హబ్



మెట్రో పనుల్ని పరిశీలిస్తున్న మంత్రి తలసాని, హెచ్ఎంఆర్ ఎండి ఎన్‌విఎస్ రెడ్డి

మన తెలంగాణ/సిటీబ్యూరో: పాత గాంధీ ఆసుపత్రి, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రాంతాలు సమగ్ర రవాణ హాబ్‌గా అభివృద్ధి చేయ నున్నట్లు హైదరాబాద్ మెట్రోరైల్(హెచ్ఎంఆర్) ఎం.డి. ఎన్‌విఎస్. రెడ్డి అన్నారు. రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలసి గురువారం సికింద్రాబాద్ పాత గాంధీ ఆసుపత్రి, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లలో జరుగుతున్న మెట్రోరైల్ పనులు పరిశీలించారు. ఇటీవల సికింద్రాబాద్ స్టేషన్ సమీపంలో సేకరించిన 1.65 స్థలంలో సైనిక్ ఆరమ్‌గర్ నిర్మిస్తున్నట్లు ఎవన్‌విఎస్‌రెడ్డి తెలిపారు. సాంబమూర్తి నగర్ బస్తీలో నాగదేవత దేవాలయం, వేప చెట్టును తొలగించోద్దని కోరారు. నాగదేవత ఆలయం, వేప చుట్టు 35 గజాల స్థలాన్ని విడించి పేట్టేందుకు అంగీకరించారు. రేతిఫైల్ బస్‌స్టేషన్ నుంచి రైల్వే స్టేషన్ వరకు 200 మీటర్ల పరిధిలో స్కైవాక్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ స్కైవాక్‌ను సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు అనుసంధానం చేస్తామని ఎన్‌విఎస్‌రెడ్డి వెల్లడించారు. అలాగే కి.మీ పరిధిలో నిర్మించే స్కైవాక్‌ను సికింద్రాబాద్ ఇస్ట్‌మెట్రో స్టేషన్‌కు కలుస్తుందని తెలిపారు. ఇస్ట్ మెట్రో స్టేషన్ కూడా సికింద్రాబాద్ ప్రధాన రైల్వే స్టేషన్‌కు అనుసంధానం చేస్తామన్నారు. రైల్వే స్టేసన్, పాత గాంధీ ఆసుపత్రి ప్రాంతాలను సమగ్ర రవాణా కేంద్రంగా తీర్చి దిద్దే పనులు జరుగుతున్నాయని వివరించారు. మెట్రోరైల్, ప్రధాన రైళ్లు, ఎంఎంటిఎస్, ఆర్‌టిసి బస్సులకు అనసంధానం చేయడంతో ప్రపంచ స్థాయి రావాణా హాబ్‌గా మారుతోందన్నారు. అనంతరం ఎన్‌విఎస్‌రెడ్డి బోయిగూడ నుంచి కాచిగూడ చౌరస్తా వరకు రోడ్డు విస్తరణ జరిగిన ప్రాంతాల్లో జరుగుతున్న పనులను ఎన్‌విఎస్‌రెడ్డి పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.